# మనిషి-మృగం

- చెన్నూ సుశీలారామం




"గౌరీ.... కుక్కర్ కట్టావా?"

"ఇందాకనే కట్టానమ్మా...."

"గౌరీ.... డైనింగ్ టేబుల్ మీద అన్నీ రెడీగా పెట్టావా....?"


"అన్నీ పెట్టానమ్మా....."

"నాకు, అయ్యగారికి, టిఫిన్ బాక్సులు....

## ఫేన్సీ ఆఫర్

ఉషా కిరణ్ మూవీస్ వారి 'చిత్రం' పిక్చర్ సంచలనం సృష్టించింది. ఒక కెమెరామాన్ కమ్ డైరెక్టర్ సినిమాని ఇంత గొప్పగా చేశాడా! ఏమిటంత విశేషం? అని ఎగబడి చూశారు. కొంతమంది ప్రొడ్యూసర్లు తేజకి కోటిరూపాయలు రెమ్యూనిరేషన్ ఆఫర్ చేశారు కూడా. అయితే ఎక్కడ చలించకుండా మంచిసినిమా, మంచి కథ కోసమే కాసుక్కూర్చున్నాడు గాని అనవసరమయిన ప్రలోభాలకి లొంగలేదు. అందుకే తేజ తాజాగా తీసిన చిత్రం ఫేమిలీ సర్కస్‌కి విపరీతమైన మార్కెట్ లభించింది. జగపతిబాబు రోజాల సినిమాయే అయినా ఫేన్సీ రేట్లిచ్చి కొనుక్కున్నారు.

- సాయిరాం



వాటర్ బాటిల్స్ సర్దావా?"

"అన్నీ రెడీ చేశానమ్మా.... మీకు, అయ్యగారికి టైమైపోతోంది.... వచ్చి భోం చేయ్యండమ్మా...."

"ఇదిగో.... వచ్చేస్తున్నా.... గౌరీ.... మీ అయ్యగార్ని కూడా పిల్చుకురా...." ఆ.... అన్నట్టు.... పెద్దయ్యగారికి మందులిచ్చావా?"

"ఓ..... ఎనిమిది గంటలకే ఇచ్చేశానమ్మా...."

బాల్కనీలో కూచుని, పేపరు చదువుకుంటూన్న రంగారావు దగ్గరకెళ్లింది గౌరి. "అయ్యగారూ..... టైము తొమ్మిది గంటలు దాటిందండీ.... మీకు ఆఫీసుకు టైమైపోతోంది. అమ్మగారు రెడీ అయిపోయారు. భోజనాన్కి రండయ్యా...."

"అయ్యయ్యో.... అప్పుడే అంత టైమైందా? ఈ రోజు పెందలాడే వెళ్లాలనుకున్నాను. గౌరీ..... కాస్త ముందుగా పిలవకూడదా?"

"మీరు పేపరు చదువు కుంటుండగా పిలిస్తే కోప గించుకుంటారనీ....."

"సర్లె... పద..."

రంగారావు, రమణి..... హడావుడిగా భోజనాలు కానిచ్చి, ఆఫీసుకు బైల్దేరి వెళ్లిపోయారు. భార్యాభర్తలిద్దరూ తిరిగి ఇంటికి చేరేది రాత్రి ఏడు గంటలకు. వాళ్లు వచ్చీరాగానే.... టీ కలిపి ఇస్తుంది గౌరి. అప్పటికే, కూర చేసి వుంచుతుంది. ఏడున్నరకల్లా కుక్కర్ పెడుతుంది. ఎనిమిదిన్నరకు వేడి వేడిగా వడ్డిస్తుంది.

"గౌరీ.... నువ్వు కూడా నీ పళ్లెం తెచ్చుకో. అందరం కలసి తినేసెయ్యొచ్చుగా...."

"వద్దమ్మా.... మీరు తిన్నాక, తింటాన్లేను....."

"ఏవే పిల్లా..... తగులు మిగులు బాగా తినొచ్చుననా.... ఆఖర్ని తింటానంటావ్?" రంగారావు తండ్రి రాఘవరావు అన్నాడు.

"నేను బాగా నిదానంగా తింటానయ్యా.... పనంతా అయ్యాక స్థిమితంగా కూచుని తినడమే నాకు ఇష్టం."

"సర్లెగానీ... ఆ రసం గిన్నె ఇటివ్వు...."

అందరి భోజనాలయ్యాక, టేబుల్ సర్ది.... తను భోం చేసి, గిన్నెలు కడుక్కుని అన్నీ ఎక్కడివక్కడ బోర్లించి, వంట గది తుడిచి... వచ్చి... హాల్లో ఓ పక్కగా, తన పక్క పరుచుకుని పడుకుంది గౌరి.

"ఏవండీ... నిజంగా మనకు గౌరి లాంటి పిల్ల దొరకడం అదృష్టం గదండీ....." భర్తతో అంది రమణి.

"ఏం.... ఎందుకలా అంటున్నావ్?"

"ఎందుకేంటండీ.... మీకు మాత్రం తెలియదా? ఇంతకాలం పని మనుషుల్తో ఎన్ని అవస్థలు పడ్డాం? అబ్బబ్బ.... ఎంత విసిగి పోయామండీ.... ఒకర్తైనా టైం ప్రకారం వచ్చి పనిచేసి వెళ్ళేవారా? పైగా ఎన్ని గొంతెమ్మ కోరికలు కోరేవారు? ఒకామె ఏకంగా నా చెవికమ్మలు..... దొంగిలించుకుపోయింది గదండీ.... అడిగితే.... నానా రభసా చేసేసింది. నిజంగా ఎంత హెల్...... గౌరి వచ్చింది..... నా గుండె గూట్లో కొచ్చి పడింది. కడుపు నిండా తిండి తింటూ.... కంటి నిండా నిద్రపోతూ..... ప్రశాంతంగా వుంటున్నాను. నిజంగా గౌరిని, నాకు అప్పగించిన తాయారమ్మగారికి ఎంతో ఋణపడి వున్నామనుకొండి. ఏవండీ.... గౌరి ఎంతో మంచి పిల్ల..... తెలివైంది.... చురుకైంది."

"చాల్చాల్లే ఆ పింక గౌరీ స్తోత్రం. ఎంత సేపూ ఆ పిల్లని పొగుడుతున్నావ్‌గాని.... మనింట్లో ఆ పిల్లకి మాత్రం ఏం తక్కువైంది? ఆ పిల్లని నువ్వు పనిమనిషిలాగా చూస్తున్నావవా? మనతో సమానంగా కూచుని భోం చెయ్యమంటున్నావు.... చెప్పుల్ని కాళ్ల దగ్గరుంచాలి. కిరీటాన్ని నెత్తిన ధరించాలి. ఎక్కడి వాళ్లనక్కడ, ఎవరి స్థానాల్లో వాళ్లనుంచాలి. ఇల్లు మొత్తం ఆ పిల్లకి ఒప్పగించేస్తున్నాం. మనం లేని సమయంలో ఏవేం వంటలు, వండుకుని తింటూందో ఎవరికి తెలుసు? మా నాన్న చూస్తే రోగిష్టి మనిషి. ఎప్పుడు చూసినా ఆయన తన గదిలోనే పడుకునుంటాడు. ఈ పిల్ల ఏం చేస్తే మాత్రం అడ్డు తగిలే వాళ్లెవరున్నారు? నువ్వెన్ని చెప్పు.... ఈ లెబర్ మూకని మాత్రం చచ్చినా నమ్మకూడదు. వాళ్ల మీద ఓ కన్నేసి వుంచాలి."

"ఓ కన్నేం ఖర్మ... రెండు కళ్లూ ఆ పిల్ల మీద వేసి వుంచండి. మీ బుద్ధి పోనిచ్చుకున్నారుగాదు. అదర్నీ అనుమానించడమేనా? బుద్ధులకు.... లేబరు వాళ్లు ధనిక వర్గం అన్న బేధాలుండవండీ.... సరేగానీ... ఇంక పడుకోండి."

"ఏంటి నాన్నా ఈ రోజు డల్‌గా కనిపిస్తున్నావ్? ఇంట్లో బావుండలేదా?"

"అవున్రా బాబూ.... రాత్రి నుండి దగ్గు ఆయాసంగా వుంది లేచి... మాత్ర తీసి వేసుకోడానిగ్గాని.... కనీసం మంచి నీళ్లు తీసుకుని తాగడానిగ్గాని నా శరీరం నాకు సహకరించలేదురా...."

"అదేంటీ.... హాల్లో గౌరి పడుకునుంటుంది గదా.... పిలవక పోయావా?"

"అయ్యో..... పిలిచీ.... నా గొంతెండిపోయింది గాని దాన్లో మాత్రం చలనం లేదురా. నిజంగా అది మెలకువగా వుండీ, లేచి రాలేదని నా అనుమానం. ఒరే అబ్బాయ్..... ఇవ్వాల్టి నుండీ ఆ పిల్లని నా గదిలో పడుకకోమని చెప్పరా.... ఏ సమయంలో ఎలా వుంటానో నాకే తెలీదు. మనిషి అందుబాట్లో వుండే.... గుక్కెడు మంచి నీళ్లిచ్చేదిక్కన్నా వుండి....

వాకు ధైర్యంగా వుంటుందిరా...."

"నువ్వన్నదీ నిజవేనాన్నా.... ఏయ్ గౌరీ.... ఇలారా.... ఇవ్వాల్టి నుండి నువ్వు పెద్దయ్యగారి గదిలో పడుకో. అయ్యగారు మందులడిగినా, మంచినీళ్లడిగా... వెంటనే లేచి అందివ్వు. అంతేగానీ... మొద్దులా పడుకుని నిద్రపోకు. తెలిసిందా?"

~

"గౌరీ.... ఏంటీ అలా వున్నావ్? నిద్ర లేనిదాన్లా కళ్లు పీక్కు పోయి వున్నాయి. రాత్రి సరిగ్గా నిద్రపోలేదా?"

"రాత్రి పది గంటలకు పడుకుంటే..... ఉదయం ఆరు గంటలకు లేచేదాన్నమ్మా... కాని, పెద్దయ్యగారి గదిలో పడుకుంటున్న దగ్గర్నుండీ, నిద్ర కరవైంది. గంట గంటకీ అయ్యగారు నిద్రలేపి మంచి నీళ్లిమ్మని ఓసారి మాత్రలిమ్మని ఓసారి.... కాళ్లు పీకుతున్నాయి పట్టమని ఓసారి..... తల నొస్తుందని ఓసారి ఇలా తెల్లవార్లూ నన్ను నిద్ర లేపుతూనే వున్నారమ్మా...."

"పెద్దయ్యగారి గదిలో పడడుకుంటున్నావా? ఇదెప్పట్నుండి? నాకు చెప్పనేలేదు...."

"చిన్నయ్యగారు పడడుకోమన్నారమ్మా... రెండు రోజుల్నుండి అక్కడ పడుకుంటున్నాను..."

"సర్లె.... నువ్వెళ్లి పని చూసుకో....."

గౌరిని పంపించి.... గదిలో వున్న భర్త దగ్గర కెళ్లింది రమణి. "ఏవండీ... గౌరిని మావయ్యగారి గదిలో పడుకోమన్నారట?"

"అవును.... నేనే పడుకోమన్నాను. పాపం.... నాన్నకు నైట్ టైంలో దగ్గు ఆయాసంగా వుండి... లేచి మందులేసుకోడానిగ్గాని, మంచి నీళ్లు తాగడానిగ్గాని... ఓపిక వుండటం లేదట."

"అందుకని గౌరిని నర్స్ వుద్యోగం చేయ్యమన్నారా? నైట్ డ్యూటీ చేసిన వాళ్లు పగలు రెస్టు తీసుకుంటారు. పగలు డ్యూటీ చేసిన వాళ్లు నైట్ రెస్టు తీసుకుంటారు. కాని గౌరి అలాగాదే.... ముసలాళ్లకి రాత్రులు సరిగా నిద్రపట్టదు. అలాంటప్పుడు లేచి కూచుని ఏ భగవద్గీతో చదువుకోవాలిగాని... గౌరికి నిద్రలేకుండా చేస్తే ఎలాగండీ? అది పగలు పని చేసుకోవాలి గదా?"

"చాల్లే అపింక..... నీకు ఎప్పుడో చెప్పాను... పని మనుషుల్ని పనివాళ్లుగానే చూడమని. ఏంటీ వూరికే ఆ పని దాన్ని వెనకేసుకొస్తున్నావ్? మూడు పూట్లా తిండి పెట్టి అంతంత జీతం ఇచ్చి దాన్ని మేపుతూంది.... పని చేయించుకోడానిగ్గాని... ఇంట్లో కూర్చోబెట్టుకోడానిగ్గాదు. దాన్ని వెనకేసుకేస్తూ మా నాన్నని.... నీ ఇష్టమొచ్చినట్టు మాట్లాడ్తున్నావే? మా నాన్నకంటే అది నీకు ఎక్కువైపోయిందా?"

కోపంగా మాట్లాడ్తున్న భర్తను దిగ్భ్రాంతిగా చూసింది రమణి. "అయ్యయ్యో... ఏంటండీ ఇలా మాట్లాడ్తున్నారు? పరిస్థితి వివరించి చెప్పానుగాని.... మావయ్యగారికంటే ఏ విధంగా ఎక్కువౌతుందండీ నాకు? నిద్ర సరిపోక అది సిక్కయ్యి... పగలు పని చెయ్యలేక ఎక్కడ పని మానేస్తుందోనని అలా అన్నాను."


"మానేసే మానెయేనీ.... దాని బాబు లాంటి దాన్ని పన్లో పెట్టుకుందాం. ఐనా ఇది అనాధ అన్నావ్‌గా... ఇదెక్కడికి పోతుంది? ఇక్కడే మనకాళ్ల దగ్గరే చచ్చినట్టు పడుంటుంది. దానికిక్కడ



## తప్పేముంది?

ఇప్పుడు హీరోయిన్లు ఏం చేస్తున్నారు. గ్లామర్ డాల్స్ అంటున్నారు సీనియర్లు అది తప్పు. అప్పట్లో హీరోయిన్ల మధ్య ఇంత పోటీ ఎక్కడిది? ఎవరి సినిమాలు వారికుండేయి. ఇపుడలా కాదే! 'సిమ్రాన్' ఎక్స్‌పోజ్ చేస్తుంది అంటారు. ఏం తప్పా? ఎక్స్‌పోజింగ్ చెయ్యాలంటే అందరికీ వీలుపడదు కదా. ఫిజిక్కూ, ఆ ఫిజిక్‌ని ఎగ్జిబిట్ చేసే చాకచక్యం కావాలి. నేను ఎన్నో ఫెయిల్యూర్స్ చూశాను. ఇపుడు సూపర్‌హిట్స్ చూశాను. ఇవి ఎక్స్‌పోజింగ్ వలనే అంటే సీరియస్‌గా ఖండిస్తాను!" అంది సిమ్రాన్. జరిగినపుడు అలాగే వుంటుంది మరి!

- సాయిరాం



## ఫర్దీన్ కేజ్

ఫర్దీన్‌ఖాన్‌కి తమాషా ఫాలోయింగ్ ఉంది. అతగాడు నటించిన సినిమాలు ఏవీ అంత పెద్దగా హిట్ అవ్వవు. అయినా అతగాడి సినిమాలపట్ల కుర్రకారుకి విపరీతమయిన డిమాండ్ ఉంది.

ఎంత డిమాండ్ వుందంటే తాజాగా రిలీజైన "ప్యార్ తున్ క్యాకియ" ఫర్దీన్‌ఖాన్ చిత్రం కేలండర్‌ని స్టూడెంట్స్ టెక్స్ట్‌బుక్స్‌కి అట్టలుగా ఉపయోగించుకుంటున్నారు.

స్టాల్స్‌లోనూ... ఐస్‌క్రీమ్ పార్లర్స్‌లోనూ ఇవే కాలండర్లు. ఇంతకీ ఏవిటట అంత విశేషం? అభిమానం అబ్బాయిమీదా? పక్కనున్న అమ్మాయి మీదా?..

- సాయిరాం



## టబూ ఆశ

ఈ మధ్య ఎక్కువ హైద్రాబాద్‌లో వుంటోంది టబూ. హిందీ సినిమాల మీద మోజు తగ్గిందా? తెలుగు సినిమాల మీద వ్యామోహం పెరిగిందా? అని ఓ కవి రచయిత తాజ్ ఫంక్షన్ హాల్లో కలిసినపుడు అడిగితే, తెలుగు సినిమాల మీద వ్యామోహం నాకెప్పుడూ వుంటుంది. ఇక్కడే పుట్టాను కాబట్టి హిందీ సినిమాలంటారా? అన్నీ కలిసొస్తే చేస్తాను. లేదా స్టేజ్‌షోలకే ప్రిఫరెన్స్ ఇస్తాను. ఈ సంవత్సరం కొత్త బ్యానర్లలో రెండు సినిమాలు చేయడానికి సైన్ చేశాను. అందుకే ఇక్కడ వుంటున్నాను. 'నిన్నే పెళ్ళాడతా' తర్వాత వచ్చిన మూవ్‌మెంట్ మళ్ళీ రావాలని ఆశిస్తాను' అంది.

- సాయిరాం

జరిగినట్టు ఎక్కడైనా జరుగుతుందనుకున్నావా? నువ్వు దాని గురించి వర్రీగానక్కర్లేదు గాని.... వెళ్లి నాకో కప్పు కాఫీ పంపించు."

ఆ రోజు రాఘవరావు స్నేహితుడింట్లో ఫంక్షన్ వుండి, తప్పని పరిస్థితుల్లో వెళ్ళాల్సొచ్చి.... రాఘవరావు కొడుకుని సాయం తీసుకుని వెళ్లాడు. ఇంట్లో రమణి, గౌరి ఇద్దరే వున్నారు. రమణి గౌరిని గమనిస్తూనే వుంది. ఏదో పోగొట్టుకున్న దాన్లా... చాలా డల్‌గా వుంటూంది.

రమణి గౌరిని దగ్గర కూచోబెట్టుకుని అడిగింది. "గౌరీ.... ఎప్పుడూ ఎంతో చలాకీగా వుండే దానివి... ఎన్నడూ లేంది... ఎందుకిలా దిగులుగా కనిపిస్తున్నావ్?"

సమాధానమివ్వకుండా నేల చూపులు చూస్తూ బిక్క ముఖం పెట్టుకుని వుంది గౌరి. "గౌరీ, నీకు పెద్దయ్యగారు రూంలో పడుకోడం సౌకర్యంగా లేదని నాకు తెలుసు. సరే.... నేను మెల్లగా చిన్నయ్యగారికి, పెద్దయ్యగారికి నచ్చచెబుతాను గాని..... నువ్వేం వర్రీగాకు. ముసలాయనకు మరీ చాదస్తం పెరిగిపోయింది. పోన్లే..... నేను ఓ పది రోజుల పాటు పడుకుంటాను. తర్వాత ఓ పది రోజులు చిన్నయ్యగార్ని పడుకోమంటాను. నిజమే..... సొంత మనిషి బాధ్యత మేం తీసుకోకుండా... చిన్న పిల్లవి నీ మీద మోపడం పొరబాటే...."

రమణి ఇంకా మాట్లాడ్తూనే వుంది.... ఇంతలో, గౌరి భోరు మంటూ రమణి కాళ్ల మీద వాలిపోయింది. అయోమయంగా చూసింది రమణి. ఆ పిల్ల అలా ఏడుస్తూంటే ఆమె మనసు ద్రవించిపోయింది.

'ఛఛా.... ఏంటిది గౌరీ..... ఇప్పుడేం జరిగిందని ఇలా ఏడుస్తున్నావ్? మీ అమ్మానాన్న గుర్తుకొచ్చారా?" ఆ పిల్లని అనునయిస్తూ పైకి లేపి, కూచో బెట్టి తలనిమిరింది.



"అమ్మగారూ.... మీ దగ్గర కొచ్చాక, మా అమ్మానాన్నల్ని మర్చిపోయానమ్మా. మిమ్మల్ని చూస్తుంటే.... మా అమ్మను చూస్తున్నంత సంబరంగా వుంటుంది నాకు, కాని, కాని.... ఇంక నేనిక్కడ వుండలేనమ్మా.... రేపే నేను వెళ్లిపోతాను."


ఆ మాటతో షాకయ్యింది రమణి "వెళ్లిపోతావా? గౌరీ నువ్వేనా ఇలా మాట్లాడుతూంది? ఇప్పుడేగా నన్ను చూస్తే మీ అమ్మను చూసుకుంటున్నట్టుందన్నావు? మరి.... వెళ్లి పోతానంటావేంటి? ఐనా ఇక్కడ నీకేం లోటొచ్చింది? అసలు.... నువ్వు ఎక్కడికని వెళ్తావు? గౌరీ.... నువ్వు నా దగ్గర ఏదో దాస్తున్నావు గదూ? మా ఇల్లొదిలి వెళ్లిపోదామనుకోడానికి కారణం చెబితేగాని వూరుకోను. చెప్పు గౌరీ.... నేనెప్పుడూ నిన్ను తిట్టలేదు. చిన్నయ్యగారుగాని, పెద్దయ్యగారు గాని నిన్నేమైనా అన్నారా? చూడు గౌరీ..... మా ముగ్గురిలో నిన్ను ఎవరు కేకలేసినా.... నీ మీద కక్షతోగాదని తెలుసుకో. మాకు కోపం వస్తే మా పిల్లల్ని తిట్టమా? నిన్ను నా బిడ్డగానే భావిస్తున్నాను గౌరీ..... ఇంత చెప్పినా నువ్వు వెళ్లిపోడానికే నిశ్చయించుకుంటే..... నీ ఇష్టం రేపు ఉదయాన్నే పంపేస్తాను...." కోపంగా అంది రమణి.

"అమ్మగారూ.... మీ మనసు నాకు తెలుసమ్మా. నన్ను మీ బిడ్డగా భావిస్తున్నానన్నారు.... ఆ మాట చాలమ్మా.... నేను బైటికెళ్తే బతకలేనమ్మా..... ఎందుకంటే మీ దగ్గరకొచ్చే ముందే.... ఎందరిళ్లల్లోనో పనికి కుదిరాను. పడరాని పాట్లు పడ్డాను. మీ దగ్గర

## నమ్మలేని నిజం

మీకు తెలుసా? ఖుషీ సినిమా ఎంత క్రేజ్‌ని సంపాదించిందంటే మొదటిరోజు మొదటి ఆటకి హౌస్‌ఫుల్ అవ్వడం సహజం... కాని రెండు వారాల వరకు మొత్తం క్లాస్ టిక్కెట్స్ రిజర్వ్ అయిపోవడం. ట్రేడ్‌లో సంచలనం అయ్యింది. ఆరోజు కాలేజీలు బంద్‌లు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు విధిగా క్లాస్‌ల్ని బాయ్‌కాట్ చేశాయి. ఒక టికెట్టు అయిదువందల రూపాయలంటే నమ్ముతారా?... మీరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం!

- సాయిరాం



## 'నమ్రతా' భావం

'నమ్రతా శిరోద్కర్' అనగానే 'ఆల్బెలా' గుర్తుకొస్తుంది. అయితే ఈమధ్య ఆమె నటించిన 'పూరబ్‌కే లైలా' చిత్రం మధ్యస్థంగా ఆగిపోయింది. బిజినెస్ కాలేదనీ, ఫైనాన్స్ రాలేదనీ రకరకాల పుకార్లు పుట్టించారు అయితే నమ్రత అవన్నీ వట్టి ట్రాష్... జీవితంలో కొంతమందికి ఎదుటివారిమీద బురదచల్లడమొకటే పని. వారికి నిజానిజాలు తెలీవు. పూర్వాపరాలు అసలే తెలీవు. అయితే సినిమా పూర్తయ్యింది. తొందర్లో రిలీజవుతుంది. అపుడు ఇదే పెద్ద మనుషులు ప్లేటు ఫిరాయిస్తారు. అయినా అయ్ డోంట్ కేర్ - అంటోంది.

**- సాయిరాం**

కొచ్చాకనే నా చిన్నతనాన్నే చనిపోయిన మా అమ్మ నాన్నల్ని మర్చిపోయి, సంతోషంగా వుండగలుగుతున్నాను. కాని..... కాని... అమ్మగారూ.... నేను బైటికి పోదామనుకోడానికి కారణం పెద్దయ్యగారమ్మా.... ఆయన్ని చూస్తుంటే భయమేస్తుందమ్మా....."

"చాల్లే ఆపింక.... పెద్దయ్యగారేమన్నా దయ్యమా? భూతమా? ఆయన్ని చూస్తుంటే భయమేస్తుందంటావేంటి? నీకు ఏవరో పెద్ద ఎర వేసుంటారు. అందుకే మా ఇల్లొదిలి పోతానంటున్నావు. ఏం.... నీకిచ్చే జీతం చాలకపోతే నీకెంత కావాలో అడుగు. నేనివ్వనంటానా? ఏదో వంక చెప్పాలి గనక.... పెద్దయ్యగారి మీదికి నెపం వేస్తున్నావు. పోతే పోవే.... నువ్వు లేకపోతే మాకు గడవదా? మరో, మనిషే దొరకదా? అందుకే మా ఆయన ఎప్పుడో చెప్పారు..... ఎక్కడుంచాల్సిన వాళ్లని అక్కడే వుంచాలి..... అతి చనువు ఇవ్వకూడదూ అని... కాని నేనే నిన్ను.... ఛా...." కోపంగా అంది రమణి.

"అమ్మగారూ... మీరట్టా కోపంగా మాట్లాడకండమ్మా. పెద్దయ్యగారంటే ఎందుకు భయమేస్తుందంటే.... మరేవోనండీ.... ఆ అయ్యగారు నన్ను తన పక్కలోకొచ్చి పడుకోమంటున్నారు. నేను రానని మొరాయిస్తే ఆయనే నా పక్కకొచ్చి పడుకుని.... ఏంటేంటో చేస్తున్నారు. అదంతా నాకు చాలా చిరాగ్గా.... అసయ్యంగా వుంటందమ్మా...."

అంతే.... ఆ మాటలు విన్న రమణికి అగాధంలో కూరుకు పోతున్నట్టనిపించింది. కాస్సేపు చేష్టలు దక్కి నిలువు గుడ్లేసుకు నుండి పోయింది. కాస్సేపటికి తనను తాను సర్దుకుని నోరు విప్పింది.

"నువ్వు చెప్పింది నిజంగా.... నిజమేనా? ఇలా ఎంత కాలం నుండి జరుగుతూంది?" అతి కష్టం మీద అడిగింది రమణి.

"అమ్మతోడు..... నేను నిజమే చెప్తున్నానమ్మా.... నేను పెద్దయ్యగారి గదిలో పడుకుంటున్న దగ్గర్నుండీ.... ఆ అయ్యగారు అదో మాదిరిగా వుంటన్నారమ్మా....."

ఆ మాటతో చెళ్లున ఆ పిల్ల చెంప మీద ఒక్కటి కొట్టింది రమణి. "బుద్ధిలేనిదానా.... మొదటి రోజే నాకెందుకు చెప్పలేదే?"

చుర్రుమన్న చెంప తడుముకుంటూ, వచ్చే ఏడుపు నాపుకుంటూ "ఎవరికైనా చెప్పానంటే నన్ను ఛంపేస్తానన్నారమ్మా... అంతే గాదమ్మా.... మీ ఇంట్లో డబ్బు నగలు దొంగిలించానని నన్ను పోలీసులకప్పగించి, జైల్లో పెట్టించి, మక్కెలిరగ బొడిపిస్తానన్నారు. అసలే నా గురించి మీరు చిన్నయ్యగారు గొడవపడుతున్నారు. నేను ఇదంతా చెబితే మీరు చిన్నయ్యగార్ని అడుగుతారు. అయ్యగారు మిమ్మల్ని ఏదన్నా అంటారు. అమ్మగారూ..... మిమ్మల్ని ఎవరన్నా ఏదన్నా అంటే, నాకు ఇష్టముండదమ్మా. ఆళ్లెవరన్నాగానీ... ఎంటనే వెళ్లి లాగి.... నాలుగు కొట్టాలనిపిస్తది...."

చప్పున ఆ పిల్లని అక్కున జేర్చుకుంది రమణి. ఇంతలో వీధి తలుపు చప్పుడైంది. వెళ్లి తలుపు తెరిచింది గౌరి. రాఘవరావు, రంగా రావు లోపలికొచ్చారు.

"అబ్బా ఆ ఆటోలోబడి వెళ్లివచ్చినందుకు... ఒళ్లు హూనమైపోయింది. ఏవే గౌరీ.... గదిలోకి రావే

## గురుశిష్యులు 'ఢీ'

ఆపద సమయాల్లో దాసరి ఎప్పుడూ తన పెద్దమనసును చాటుకుంటున్నాడు. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో ఎదుగుతున్న తనవారిపట్ల, సిన్సియర్ ఇన్‌వాల్వ్‌మెంట్‌ని తన బాధ్యతగా ఫీలవతాడు. అలాగే శిష్యుణ్ని హీరోగా పెట్టి తన సొంత బ్యానర్‌లో సినిమా తీసి... తన కొడుకు అరుణ్ సినిమాకంటే ఎక్కువ శ్రద్ధగా పనిచేస్తున్నాడు. సినిమా షూటింగ్ జరుగుతున్నంతసేపూ గురుశిష్యుల మధ్య ప్రేమాభిమానాల మాట ఎలా వున్నా రెండు కొదమ సింహాలు ఢీ కొంటున్నట్లుగా వుంటుందని యూనిట్‌లోని వాళ్ళంటున్నారు.... చూడాలి ఈ చిత్రం ఎంత సంచలనం సృష్టిస్తుందో.



**-సాయిరాం**

కాళ్లు పట్టాలి. కాళ్లు తెగ పీకేస్తున్నాయి....” హు కుంజారీ చేసి తన గదివైపు నడిచాడు రాఘవరావు.

“కాస్త ఆగండి మావగారూ... గౌరిని అలంకరించి, పాలగ్లాసుతో పంపిస్తాను మీ గదిలోకి....” మామగార్ని కళ్లల్లో నిప్పులు రాలుస్తూ చూస్తూ అంది రమణి.

కోడలి మాటతో.... పాదాలు భూమికి అతుక్కుపోయినట్టు ఆగిపోయాడు రాఘవరావు. అక్కడే నిలబడ్డ రంగారావు ముఖం కోపంతో జేవురించింది.

“ఏయ్ రమణీ.... ఏంటే వాగుతున్నావ్? నేను బైటికెళ్లేప్పటికి బాగానే వున్నావు. ఇంతలోకి మతిగాని చలించిందా ఏం?”

“నాకు మతి బాగానే వుందండీ.... మీ నాన్న మతే సరిగా లేదు. కాటికి కాళ్లు చాచుకున్న ఈ వయసులో.... మీ నాన్నకి ఈ పసిది కావాల్సొచ్చింది. వెధవ జన్మ.... ఒక్కోళ్ల జన్మ అంతే.... ఎందుకు పుడతారో, ఎందుకు బతుకుతున్నారో వాళ్లకే తెలీదు. మనిషి జన్మెత్తి..... పశువులా ప్రవర్తిస్తారు.” తనను తాను మర్చిపోయి ఆవేశంగా మాట్లాడేస్తూంది రమణి. భీత హరిణేక్షిణిలా.... ఏం జరుగుతుందోనన్న భయంతో బిక్కు బిక్కుమంటూ ఓ మూలకి ఒదిగి నిలబడుంది గౌరి.

“ఏయ్ రమణీ.... మైండ్ యువర్ టంగ్. దీని మాటలు నమ్మి.... మా నాన్నని నోటికొచ్చినట్టు మాట్లాడతావా? ఆయన వయసుకైనా గౌరవం ఇవ్వవా?”

“వయసుకి గౌరవం ఇవ్వడం ఏంటి? మనిషి బుద్ధుల్ని బట్టి గౌరవిస్తారుగాని, వయసు బట్టిగాదు.

## పుణ్యభూమి

నా మాతృభూమి
నా జన్మభూమి!
నా పుణ్యభూమి!!
నా జన్మభూమి!!
హరి హరులకిది నివాసం
సప్తగిరుల ఆవాసం
హిమాలయాలే కోటగుమ్మం
రామాయణ భారతాలు
రసరమణీయంగా వెలసిన క్షేత్రం
కవి పుంగవులకిది నిలయం.
పవిత్ర గంగానదీ నదాలకు
ఎన్నెన్నో జీవనదులకు
జీవకోటి బ్రతుకులకి
జీవగర్రగా నిల్చినది!
జన్మనిచ్చిన పుడమిగా
నిలిచినది నా జన్మభూమి!!
వర్ణనకిది అందని పుణ్యభూమి.

\- కంకటి శంకర్‌రావు

ఎస్.... దీని మాట వినే అడుగుతున్నాను... ఎందుకంటే.... దీని కల్లా కపటం తెలీదు. మనవరాలి వయసున్న పిల్లతో.... ఛీఛీ.... “వావి వరుస, వుచ్చం నీచం లేని మృగం మీ నాన్న....”

అంతే... ఆమె చెంప ఛెళ్లుమనిపించాడు రంగారావు. తేలుకుట్టిన దొంగలాగ... మెల్లగా తన గదిలోకి జారుకున్నాడు రాఘవరావు.

“స్కాండ్రల్.. మా నాన్నని మృగం అంటావా? అదీ నా ఎదురుగా.... ఎంత ధైర్యమే నీకు? ఏదో.... ముసలాయన సరదాకొద్దీ.... ఆ పిల్ల మీద మనసు పడ్డాడే అనుకో.... అదేదో.... నీకే జరిగినంత లెవల్లో.... రాద్ధాంతం చేసేస్తున్నావే... ఈ లేబరు దాని ఎదురుగానే పంచాయితీ పెట్టి..... ఆయన పరువు తీస్తావా?”

“ఏయ్ మిస్టర్... నీకు నీ బాబుకు పరువు కూడా వుందా? విషయం విని... ముసలాడికింత గడ్డి పెట్టడం మానేసి, ఆ పశువును సమర్థిస్తూ నా మీద చెయ్యి చేసుకుంటావా? చూస్తూండు.... ఈ ముసలాడి మీద కేసు పెట్టి... మిమ్మల్నిద్దర్నీ వీధికీడ్చి.... ముప్పుతిప్పలు పెడతాను....”

“ఓహో.... అంతదాకా వచ్చావా? సరే కానీ.... నీకు నీ భర్త, మామగారి కంటే ఈ లేబర్‌దే ఎక్కువైపోయిందన్నమాట. అయినా ఏం చూసుకునే, ఇంత మిడిసి పడుతున్నావు? సంపాయిస్తున్నానని తెగ రెచ్చి పోతున్నావు లాగుంది... నువ్వొక ఆడదానివన్నమాట మర్చిపోకు. నువ్వెంత సంపాయించినా, మగ తోడు లేకపోతే నీ బతుకు కుక్కలు చింపిన విస్తరే ఆ సంగతి మర్చిపోకు. ఈ క్షణాన్న నేను కాదంటే నీ బతుకేమైపోతుందో..... ఒక్క క్షణం ఆలోచించుకో....”

“అరక్షణం కూడా ఆలోచించాల్సిన అవసరం లేదు. నువ్వు కాదనడంగాదు.... నేనే నిన్ను వద్దనుకుంటున్నాను. వుచ్చం నీచం తెలియని మీలాంటి పశువుల దగ్గరుంటేనే.... ఆడదాని బతుకు కుక్కలు చింపిన విస్తరవుతుంది. నాకు కావాల్సింది సంస్కారవంతుడైన భర్త. తప్పు చేస్తూన్న వాడికంటే.... వాడ్ని వెనకేసుకొచ్చి ప్రోత్సహించినవాడే అసలైన తప్పుడు మనిషి. నువ్వు అలాంటి మనిషివని ఇప్పుడు తెలుసుకున్నాను. నీలాంటి వాడితో ఇంత కాలం కాపురం చేసినందుకు.... నాకు ఎంతో సిగ్గుగా వుంది. ఈ క్షణం నుండీ నువ్వెవరో నేనెవరో..... తిరిగి మనం కలుసుకునేది కోర్టులోనే. రా గౌరీ..... నీకు నేనున్నాను. ఇలాంటి జంతువులకు ఎలా బుద్ధి చెప్పాలో నాకు తెలుసు..... రా..... వెళదాం.....” గౌరి భుజం చుట్టూ చెయ్యి వేసి బైటికి నడిపించుకెళ్లి పోయింది రమణి. ❋

